aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
సోమవారం
23-03-2026 సంపుటి : 01 సంచిక :1 పేజీలు : 08 వెల :₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

## ఇందిరమ్మ ప్రభుత్వమంటే
# ఓ భరోసా

### మూడు ఎకానమిక్ జోన్లుగా రాష్ట్ర అభివృద్ధి

- ఇందిరమ్మ జీవిత బీమాతో 1.15 కోట్ల కుటుంబాలకు భరోసా
- ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచేలా బడ్జెట్
- రాష్ట్ర జీడీపీని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం
- ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి మార్చి 22 మహాప్రభ
ఇందిరమ్మ ప్రభుత్వమంటే ఓ భరోసా అని.. బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే సంఖ్యలు కాదు.. ప్రజల చుట్టూ తిరిగే అంకెలు మాత్రమేనని, ప్రజల జీవనస్థితిగతులు మెరుగు పడటానికి ఉపయోగపడేది బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. దేశంలోనే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనేది అతిపెద్ద భరోసా అన్నారు.

-మిగతా 3 లో





## కేంద్రమంత్రులతో
# మోడీ కీలక భేటీ

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం
- పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ
- సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు

న్యూఢిల్లీ మార్చి 22 మహాప్రభ
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో భారత్‌లో ఇంధన సంక్షోభం ఆందోళన కలిగిస్తున్నది. ఈ తరుణంలో ప్రధాని మోడీ.. పలువురు కేంద్ర మంత్రులతో కీలక సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులపై వారితో చర్చించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్‌సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పురి, సర్బానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్‌ఎస్ఏ) అజిత్ దోవల్ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై మంత్రులతో ప్రధాని మోడీ చర్చించారు. గ్యాస్, పెట్రోల్ , ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ప్రధాని.. సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని

-మిగతా 3 లో

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

- 25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా :
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



జగిత్యాల మార్చి 22 మహాప్రభ
కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు.

-మిగతా 3 లో

## అమెరికాపై దాడి చేయలేం..
## ఢిల్లీ, ముంబైపై బాంబులు వేస్తాం.!

2 లో





## మోడీ సరికొత్త
# రికార్డు..

- ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు పూర్తి
- పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు కనుమరుగు: భారత రాజకీయాల్లో నవశకం
- గుజరాత్ సీఎంగా మొదలై.. దేశ ప్రధానిగా హ్యాట్రిక్ వరకు..
- 2001 నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో తిరుగులేని నేత
- నెహ్రూ రికార్డు సమం.. చామ్లింగ్ రికార్డు అధిగమనం: మోదీ 'పవర్' పాలిటిక్స్

న్యూఢిల్లీ మార్చి 22 మహాప్రభ
భారత ప్రధాని నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించాడు. ప్రభుత్వాధినేతగా 8,391 రోజులు పూర్తి చేసుకుని రికార్డు సృష్టించాడు. అటు సీఎంగా, ఇటు ప్రధానిగా మోదీ ఈ ఘనత దక్కించుకున్నాడు. 24 ఏళ్లకు పైగా రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాధినేతగా, అది కూడా మధ్యలో ఎలాంటి విరామం లేకుండా కొనసాగి మోదీ రికార్డు నెలకొల్పాడు. దీంతో ఇప్పటివరకు అత్యధిక (8,390) రోజులు పదవిలో కొనసాగిన సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ ఛామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు.ప్రధాని మోదీ తొలిసారిగా 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2014లో ప్రధాని పదవి చేపట్టేవరకు ఆయన సీఎంగానే కొనసాగారు. ప్రధానిగా మోదీ ఇంకా కొనసాగుతూనే ఉన్నారు. ఇదే సమయంలో గుజరాత్ రాష్ట్రానికి ఎక్కువ కాలం సీఎంగా పని చేసిన ఘనత కూడా ఆయన సొంతం. అలాగే, ముఖ్యమంత్రుల నుంచి ప్రధాని పదవి చేపట్టి, ఎక్కువ కాలం కొనసాగింది కూడా మోదీయే. మోదీ ప్రధానిగా హ్యాట్రిక్ సాధించారు. 2014, 2019, 2024లో మోదీ తన పార్టీని, కూటమిని గెలిపించి

-మిగతా 3 లో

## తొలివిడత రైతుభరోసా
# రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ
- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు
- 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి
- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు

హైదరాబాద్ మార్చి 22 మహాప్రభ
రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్ధిచేకూరనున్నది. ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది.

-మిగతా 3 లో

## మళ్ళీ మాదే
# అధికారం

### సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి


- రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల
- ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి
- వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు
- అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ
- వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



మెదక్ ప్రాంతీయ ప్రతినిధి మార్చి 22 మహాప్రభ
"రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు.

-మిగతా 3 లో





## ఇరాన్‌కు ట్రంప్
# స్ట్రాంగ్ వార్నింగ్

- హర్మూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవాలి..
- తెరవకపోతే,అతి పెద్దదైన విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తాం

న్యూఢిల్లీ మార్చి 22 మహాప్రభ
ఇరాన్‌పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 48 గంటల్లోగా ఇరాన్ ఎటువంటి బెదిరింపు లేకుండా హర్మూజ్ జలసంధిని తెరవకపోతే, ఆ దేశంలోనే అతి పెద్దదైన విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తామని ట్రూత్ సోషల్ మీడియా వేదికగా మరోసారి పోస్ట్ చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్ చేసిన ప్రకటన రాజకీయ విశ్లేషకులను ఆలోచనలో పడేసింది. ట్రూత్ సోషల్ వేదికగా డోనాల్ట్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ ద్వారా తమ లక్ష్యాలకు చేరువైనట్లు ఆయన వెల్లడించారు. ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్య గురించి ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా తెలిపారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి సామర్థ్యం, లాంచర్లు, ఇతర ఆయుధాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశ నేవీ, ఎయిర్ ఫోర్స్‌ను కూడా దెబ్బతీశామన్నారు. యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేసే సామర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీశామన్నారు. పశ్చిమాసియాలోని తమ మిత్ర దేశాలను రక్షించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ ఇతర దేశాల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కీలకమైన హోర్ముజ్

-మిగతా 3 లో

## ఎఫ్-15'పై ఇరాన్ దాడి

- హోర్ముజ్ సమీపంలో కూల్చివేసినట్లు ప్రకటన
- ట్రంప్ '48 గంటల అల్టిమేటం' అనంతర పరిణామం

3 లో



## సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్


- ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10శాతం తల్లిదండ్రులకు..
- 18 ఏండ్లలోపు పిల్లల డిజిటల్ మీడియాపై నియంత్రణ
- విద్వేష ప్రసంగాల నిరోధానికి చట్టం
- సాధ్యాసాధ్యాలపై చర్చించనున్న మంత్రివర్గం

హైదరాబాద్ మార్చి 22 మహాప్రభ
'దేశంలోను, రాష్ట్రంలోనూ కన్నతల్లిదండ్రులను పట్టించుకోని ఉదంతాలను చూస్తున్నాం.. అలా కన్నవారిని గాలికొదిలేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మా ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించనుంది. వారి జీతాల్లోంచి ఎంతో కొంత తల్లిదండ్రుల ఖాతాల్లోకి జమయ్యే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం...' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పిన మాటలివి. ఆయన చెప్పిన ఈ అంశాన్ని సోమవారం

-మిగతా 3 లో



# అమెరికాపై దాడి చేయలేం..
# ఢిల్లీ, ముంబైపై బాంబులు వేస్తాం.!



**న్యూఢిల్లీ మార్చి 22 మహాప్రభ**
పశ్చిమాసియా యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతున్న వేళ పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బసిత్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అమెరికా తమ దేశంపై దాడికి పాల్పడితే.. తాము భారత్‌లోని ఢిల్లీ, ముంబై నగరాలపై బాంబులు వేస్తామని బసిత్ వివాదానికి తెర తీశారు. అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆయన భారత్‌పై విషంగక్కారు. కిస్థాన్ తమ దీర్ఘ శ్రేణి క్షిపణులతో అమెరికాలో విధ్వంసం సృష్టించగలదు అని తులసీ పేర్కొనడంపై స్పందించిన బసిత్ తమ ఆయుధ సంపత్తి గురించి మాట్లాడారు
అమెరికా ఇంటెలిజెన్స్ కమిటీ హౌస్‌కు 2026లో ముప్పు విశ్లేషణకు సంబంధించిన నివేదికను తులసీ గబ్బార్డ్ సమర్పించారు. ఈ నివేదికలో ఆమె పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉందని తెలిపారు. పాకిస్థాన్ క్షిపణులు తమ ప్రాంతంపై దాడి చేయగలవు అని ఆమె పేర్కొనడంపై అబ్దుల్ బసితో స్పందిస్తూ.. భారతీయులరాలైన తులసీ గబ్బార్డ్ పాకిస్థాన్‌పై వ్యతిరేకత వెలిబుచ్చడంలో ఆశ్చర్యమే లేదని అన్నారు. 'ఆమె భారతీయురాలు. పాకిస్థాన్ చేప్టటే నియంత్రణ చర్యలన్నీ భారత్‌కే వర్తిస్తాయి. ఆమె మా క్షిపణులను చూశారు. కానీ, భారత్‌కు అగ్ని 5, అగ్ని 6 వంటి ఖండాంతర క్షిపణులు ఉన్నాయి. వాటిలా సుదూరు లక్ష్యాలను ఛేదించే మిస్సైల్స్ మాకు లేవు. మేము కనీసం ఇజ్రాయేల్‌ను అయినా టార్గెట్ చేస్తాం' అని పాకిస్థాక్‌కు చెందిన ఏబీఎన్ న్యూస్‌లో బసిత్ వెల్లడించారు. అంతేకాదు.. పాకిస్థాన్ క్షిపణుల సామర్థ్యం గురించి మాట్లాడేటప్పుడు భారత దేశం ప్రస్తావనను అమెరికా తీసుకు రాదని తాను భావించానని బసిత్ అన్నారు.

**ఆ పరిస్థితి వస్తే**

ఇరాన్‌పై యుద్ధానికి దిగిన ఇజ్రాయేల్, అమెరికాలు పాకిస్థాన్‌లోని అణు ఇంధన కేంద్రాలపై దాడి చేసే అవకాశముందని బసిత్ అన్నారు. 'ఇరాన్‌లో పరిస్థితులు అనుకూలించకుంటే ఇజ్రాయేల్ కన్ను అమెరికాపై పడుతుంది. అప్పుడు అమెరికా మా దేశంలోని అణు ఇంధన స్థావరాలను లక్ష్యం చేసుకునే అవకాశముంది. ఇది అసాధ్యమే. కానీ ఒకవేళ ఆ పరిస్థితి వస్తే అమెరికా ఆలోచించదు. అమెరికా మా అణు ఇంధనాల పరిధిలో లేదు. అప్పుడు మేము భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటాం. ఒకవేళ అమెరికా మాపై దాడులు చేస్తే మేము భారత్‌పై దాడి చేసేందుకు ఏమాత్రం ఆలోచించం. ఆ దేశంలోని ముంబై, ఢిల్లీలో విధ్వంసం సృష్టిస్తాం. ఆ తర్వాత ఏం జరుగుతుందో అప్పుడు చూసుకుంటాం' అని అని అబ్దుల్ బసిత్ పాక్‌పై ఎవరు కన్నేసిన తమ టార్గెట్ మాత్రం ఇండియానే అని పేర్కొన్నారు.అమెరికాతో సంబంధాల గురించి కూడా ప్రస ప్రస్తావించిన ఆయన.. అమెరికా వ్యూహాత్మక భాగస్వామి భారతదేశం. పాకిస్థాన్‌కు కూడా అమెరికాతో మంచి సంబంధాలే ఉన్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇరుదేశాల మధ్య కొన్ని అంశాలు మెరుగుపడ్డాయి. అయితే.. దీర్ఘ కాలంలో ఆ దేశం మాకు వ్యూహాత్మక భాగస్వామి కాదని గుర్తుంచుకోవాలి. చైనా -- పాకిస్థాన్ తరహాలో భారత్ -- అమెరికా వ్యూహాత్మక భాగస్వాములు అని వివరించారు.

# విమానం దిగుతూ తడబడిన ట్రంప్..!



**అమెరికా మార్చి 22 మహాప్రభ**
: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారిచర్చ ప్రారంభమైంది. ఎయిర్ ఫోర్స్ వన్ లో ఆయన ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెయిలింగ్ పట్టుకొని విమానం దిగుతూ కన్పించారు. మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా నడుస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా.. దీనికి ముందు రోజు ఓ కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా తాజాగా వైరల్ అవుతుంది. అందులో ట్రంప్ కుర్చీలో కూర్చునేందుకు ఇబ్బంది పడినట్లుగా కన్పిస్తోంది. ఈ వీడియోలపై కొందరు నెగెటివ్ కామెంట్లు పెడుతుండగా, మరికొందరు ఇది సాధారణమైన విషయమేనని అంటున్నారు.

-మిగతా 2 లో

# గ్రీన్‌లాండ్‌ను కాపాడుతాం

## ద్వీప దేశానికి ఇరాన్ భరోసా




**టెహ్రాయిన్ మార్చి 22 మహాప్రభ**
: అమెరికాతో యుద్ధం వేళ డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్ ద్వీపంపై ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నుంచి గ్రీన్‌లాండ్‌ను రక్షించేందుకు తాము సిద్ధమని ఇరాన్ భరోసా ఇచ్చింది. ఒకవేళ యూరోపియన్ యూనియన్ (ఇయు) పిలిస్తే, వెంటనే గ్రీన్‌లాండ్‌ను రక్షించడానికి వెళ్తామని తెలిపింది. 'గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని అమెరికాకు ఇచ్చేయాలని తొలుత ఇయును ట్రంప్ బెదిరించారు. అనంతరం అదే ఇయుతో ట్రంప్ ప్రాధేయపడ్డారు. ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు ఇయు సైనిక సాయం చేయకుంటే, గ్రీన్‌లాండ్‌ను లాక్కుంటామని ఇప్పుడు మళ్లీ ట్రంప్ బెదిరిస్తున్నారు. ఒకవేళ గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేని పరిస్థితిలో ఇయు ఉంటే, ఇరాన్‌ను పిలవండి. గ్రీన్‌లాండ్‌ను కాపాడేందుకు మాదేశం వస్తుంది' అని ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి వెల్లడించారు డియాగో గార్షియాపై దాడితో సంబంధం లేదు : ఇరాన్
హిందూ మహాసముద్రంలోని డియాగో గార్షియా ద్వీపంలో ఉన్న బ్రిటన్ సైనిక స్థావరంపై జరిగిన మిస్సైల్ దాడిలో తమ పాత్ర లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి ఈ విషయాన్ని చెప్పారంటూ అల్ జజీరా ఆదివారం రోజు ఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఇరాన్‌కు దాదాపు 4 వేల కిలోమీటర్ల దూరంలో డియాగో గార్షియా ద్వీపం ఉంది. అంత దూరంలోని లక్ష్యాలను ఛేదించగలిగే మిస్సైళ్లు తమ దగ్గర లేవని ఇరాన్ మొదటినుంచీ చెబుతోంది. 2 వేల కిలోమీటర్లకు మించిన రేంజ్ కలిగిన క్షిపణులు తమ దగ్గర లేవని గత నెలలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి తెలిపారు.


# ఖతార్‌లో సైనిక హెలికాప్టర్ కూలి ఆరుగురు మృతి



2 లో

**దోహా : మార్చి 22 మహాప్రభ**
ఖతార్లో జరిగిన దుర్ఘటనలో సైనిక హెలికాప్టర్ సముద్రంలో కూలిపోవడంతో ఆరుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన ఆదివారం సాధారణ విధి నిర్వహణలో భాగంగా చోటుచేసుకుంది. రక్షణ, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖల ప్రకారం, మృతులలో ఒకరి కోసం ఇంకా గాలింపు కొనసాగుతోంది. మృతుల వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. సాంకేతిక లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హెలికాప్టర్‌లో ఒక పైలట్‌తో పాటు పలువురు ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. దేశ సముద్ర సరిహద్దు ప్రాంతంలో కూలిపోయిన ఈ హెలికాప్టర్ కోసం విస్తృత గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక దళాలను వేర్వేరు బృందాలుగా విభజించి గాలింపులు చేపట్టారు. ప్రమాద ప్రాంతంలో సంబంధిత విభాగాలు సమన్వయంతో సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయని అధికారులు వెల్లడించారు.

# భారత్‌కు ఇంధన నౌకల రాక



**మంగళూరు మార్చి 22 మహాప్రభ**
పశ్చిమాసియాలో అమెరికా -- ఇజ్రాయిల్ దాష్టీకంతో ఏర్పడిన సంక్షోభం కారణంగా నిలిచిపోయిన చమురు, ఎల్‌పిజి నౌకలు భారత తీరానికి చేరుకుంటున్నాయి. భారత నౌకలకు ఆటంకం కలిగించబోమని ఇప్పటికే ఇరాన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 1.1. లక్షల టన్నుల (7.7 లక్షల బ్యారెళ్ల) సరుకుతో రష్యా ముడిచమురు నౌక ఆక్వా టైటన్ శనివారం సాయంత్రం మంగళూరు చేరుకుంది. కామెరూన్ జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌక సింగిల్ పాయింట్ మూరింగ్ (ఎస్‌పిఎం) వద్ద లంగరు వేసి, ఆదివారం మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ కోసం ముడి చమురును దిగుమతి చేయడం ప్రారంభించింది. ఈ నౌక చైనా వెళ్లాల్సి ఉంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో రష్యా చమురును భారత్ కొనుగోలు చేయవచ్చునని అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగేయాసియాలో ఈ నౌక తన మార్గాన్ని మార్చుకుని మంగళూరు చేరుకుంది. సింగపూర్ జెండా కింద ప్రయాణిస్తున్న అమెరికా నౌక పైసిక్స్ పయనీర్ ఆదివారం ఉదయం 6 గంటలకు న్యూ మంగళూరు పోర్ట్‌లోని 13వ బెర్త్‌కు చేరుకుంది. ఇది ఏజీస్ లాజిస్టిక్స్ లిమిటెడ్ కోసం 16,714 టన్నుల సరుకును దిగుమతి చేయడం ప్రారంభించింది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం నెదర్లాండ్ నౌకాశ్రయం నుంచి ఫిబ్రవరి 14న ఈ నౌక బయల్దేరింది

# కుక్కల దాడిలో 15 జింకలు మృతి.


## నలుగురు అటవీ శాఖ సిబ్బంది సస్పెండ్



**రాయ్‌పూర్:: మార్చి 22 మహాప్రభ**
వీధి కుక్కల దాడిలో 15 జింకలు మరణించాయి. దీంతో అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అంబికాపూర్‌లోని సంజయ్ వన్ వాటికను అటవీ శాఖ నిర్వహిస్తున్నది. చిన్న జూ మాదిరిగా ఉండే ఈ వనంలో పలు రకాల జింకలు ఉన్నాయి. వీటిని చూసేందుకు సందర్శకులు వస్తుంటారు. కాగా, శనివారం తెల్లవారుజామున జింకల ఎన్‌క్లోజర్‌లోకి ఐదారు వీధి కుక్కలు చొరబడ్డాయి. అక్కడి జింకలపై దాడి చేశాయి. దీంతో మచ్చల జింక, మొరిగే జింక, నాలుగు కొమ్ముల దుప్పిలతో సహా పద్నాలుగు జింకలు శనివారం మరణించాయి. కుక్కలు కరవడంతో తీవ్రంగా గాయపడిన ఒక జింక ఆదివారం చనిపోయింది. మరోవైపు కుక్కల దాడి వల్ల 15 జింకలు చనిపోయినట్లు సుర్గుజా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) అభిషేక్ జోగావత్ తెలిపారు. నిబంధనల ప్రకారం వాటికి అంత్యక్రియలు నిర్వహించినట్లు చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఒక డిప్యూటీ రేంజర్, ముగ్గురు ఫారెస్ట్ గార్డులతో సహా నలుగురిని సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. అంబికాపూర్ సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ నేతృత్వంలో ఒక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు అభిషేక్ జోగావత్ తెలిపారు. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన

## రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ మార్చి 22 మహాప్రభ**
దేశవ్యాప్తంగా జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఖైదీల రద్దీని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న కనీస వసతులపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా జైళ్లలో స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం, ఈ ఏడాది మార్చి 1 నాటికి జైళ్లలో ఉన్న ఖైదీల సంఖ్య, మంజూరైన సామర్థ్యం వంటి వివరాలను మే 18 లోగా అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని ఆయా హోంశాఖ కార్యదర్శులను ఆదేశించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

**జైళ్లలోని చిన్నారులకు విద్య, ఆరోగ్య సదుపాయాలపైనా..**

మహిళా ఖైదీలు.. వారితో పాటు ఉంటున్న చిన్నారుల భవిష్యత్తుపై గురించి కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఆయా చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై స్పష్టత ఇవ్వాలని కోరింది. జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అమికస్ క్యూరీ అందించిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు జైళ్లలో పాలనా సంస్కరణలు అనివార్యమని అభిప్రాయపడింది. ఈ విచారణను సమర్థంగా పరిగణనలోకి తీసుకోవడానికి తాజా సమాచారం అందుబాటులో ఉండటం అత్యవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నమోదు చేసిన గణాంకాలు 2023 సంవత్సరానికి సంబంధించినవని తమ దష్టికి తీసుకువచ్చినట్లు ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలోనే ఈ కేసు తదుపరి విచారణను మే 26కు వాయిదా వేసింది.
మరోవైపు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియోలను ప్రజలు వెంటనే సామాజిక మాధ్యమాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు శనివారం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలు పారదర్శక విచారణకు ముప్పుగా మారతాయని చెప్పింది. నిందితుల వీడియోలు, ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాల్లో అప్‌లోడ్ చేసి, ప్రజల్లో పక్షపాత ధోరణిని సష్టిస్తున్నారంటూ ఓ పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సిజెఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోరుమాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

# మోదీ సరికొత్త రికార్డు..

మొదటి తరువాయి



అధికారం చేపట్టారు. ఇంతకుముందు మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన జవహర్ లాల్ నెహ్రూ రికార్డును సమం చేశారు. వరుసగా దేశంలో అత్యధిక రోజులు పదవిలో కొనసాగిన రెండో ప్రధానిగా కూడా మోదీ నిలిచారు. ఈ విషయంలో ఇందిరాగాంధీ రికార్డును మోదీ దాటారు. అలాగే ఒక పార్టీ పక్ష నేతగా వరుసగా ఆరుసార్లు ఎన్నికైన ఘనత కూడా ఆయనదే. మోదీ అత్యధిక రోజులు దేశంలో ప్రభుత్వాధినేతగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.ద

# ఇరాన్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి తరువాయి

జలసంధికి రక్షణ ఏర్పాటు చేయాలని, ఆ జలసంధిని వినియోగించే దేశాలు దానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ అంశంలో సహాయం అవసరమైతే తాము ఆ దేశాలను ఆదుకోనున్నట్లుచెప్పారు. తాము చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ పట్ల శ్రద్ధ చూపిన వారికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలనుకుంటున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇలా తీవ్ర వాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

మొదటి తరువాయి

అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ధి చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

# ఎఫ్-15'పై ఇరాన్ దాడి

**-హార్ముజ్ సమీపంలో కూల్చివేసినట్లు ప్రకటన**
**-ట్రంప్ '48 గంటల అల్టిమేటం' అనంతర పరిణామం**

**టెహ్రాన్**

పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల నడుమ అమెరికా, ఇరాన్‌లు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నాయి. హార్ముజ్‌ను 48 గంటల్లో తెరవాలనీ, లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నుంచి కూడా ప్రతిఘటన తప్పదని ఇరాన్ సైతం బదులిచ్చింది. దీంతో మధ్యప్రాచ్యంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రు దేశానికి చెందిన ఎఫ్-15ను లక్ష్యంగా చేసుకొని క్షిపణులతో దాడి చేసినట్టు పేర్కొంది. దక్షిణ తీర ప్రాంతం హార్ముజ్ ద్వీపం సమీపంలో ఇరాన్ మీదుగా ఎగురుతున్న 'శత్రువు' ఎఫ్-15 యుద్ధ విమానాన్ని అడ్డగించి, తమ క్షిపణులతో కూల్చివేసినట్టు వివరించింది. ఈ మేరకు ఇరాన్ వైమానిక రక్షణ ప్రధాన కార్యాలయం ఆదివారం తెలిపింది.

# కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

మొదటి తరువాయి

నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

# లష్కర్-ఎ-తోయిబా కమాండర్ హత్య

మొదటి తరువాయి



కాల్చి, కత్తులతో నరికి చంపారు. 2005 నుండి సంస్థలో కీలక పాత్ర పోషిస్తూ, నిధుల సమీకరణ, రిక్రూట్‌మెంట్లలో ఆరితేరిన సలాఫీని ఆసుపత్రిలో చేర్పించినా, చికిత్స పొందుతూ మరణించినట్లు నివేదికలు తెలిపాయి.

# మళ్ళీ మాదే అధికారం

మొదటి తరువాయి

అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయను న్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

**రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..**

ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు



కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు.

**ప్రయివేటు మోజు వద్దు**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.

**సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి**

2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు. "మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్

మొదటి తరువాయి

నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సాయంత్రం 5 గంటలకు క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లోంచి కనీసం 10 నుంచి 15 శాతం వరకు తల్లిదండ్రుల ఖాతాల్లో జమయ్యేలా విధానపరమైన నిర్ణయం తీసుకుంటే ఎలా ఉంటుందనే అంశంపై చర్చించనున్నారు. దీనికి మంత్రివర్గం ఆమోదముద్ర వేస్తే... ఆ వెంటనే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని సమాచారం. దీంతోపాటు 18 ఏండ్లలోపు పిల్లలను డిజిటల్ మీడియా నుంచి రక్షించేందుకు వీలుగా 'డిజిటల్ మీడియా నిరోధక, నియంత్రణ చట్టాన్ని' తీసుకురావాలనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు, సాంకేతికాంశాలను పరిశీలించి విధి విధానాలు ఖరారు చేయటంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. రాష్ట్రంలో 'మత విద్వేష ప్రసంగాల నియంత్రణ'కు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా క్యాబినెట్ సమాలోచనలు చేయనుంది. దీనిపై కర్నాటక ప్రభుత్వం ఇప్పటికే కొంత కసరత్తులు చేసింది. వాటిపై అధ్యయనం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితోపాటు గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గిగ్ వర్కర్ల బిల్లు, క్యూర్.. ప్యూర్..రేర్‌లకు సంబంధించిన బిల్లుల సవరణపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదముద్ర వేయనున్నారు. వీటన్నింటిలో ఏయే అంశాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపితే.. ఆయా అంశాలపై అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెడతారని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో సమయాన్నిబట్టి వాటికి ఆమోదముద్ర వేస్తారు. టైం సరిపోకపోతే వచ్చే వర్షాకాల సమావేశాల్లో వాటిని ఓకే చేస్తారని సమాచారం.

# ఇందిరమ్మ ప్రభుత్వమంటే ఓ భరోసా

మొదటి తరువాయి

రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఈ జీవిత బీమా వర్తింపజేస్తున్నట్టు తెలిపారు. ఇటువంటి స్కీం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. విద్యా, వైద్య, గృహనిర్మాణం, వ్యవసాయం, పౌష్టికాహారం, పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పన.. ఇలా అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర జీడీపీని పెంపొందించే దిశగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బడ్జెట్ ఆవశ్యకతను వివరిస్తూ భట్టి మాట్లాడారు.

**కొత్తగా మూడు స్కీంలు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అల్పాహారంతోపాటు వారంలో మూడ్రోజులు పాలు, మరో మూడ్రోజులు రాగి జావ ఇవ్వాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం పెట్టాలని నిర్ణయించామన్నారు. మానవ వనరులను వృద్ధి



చేసుకోవాలనే లక్ష్యంతో ఈ మూడు పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఏడాది కూడా నియోజకవర్గానికి వెయ్యి ఇండ్ల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ మోడల్ స్కూల్ చొప్పున మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్‌కార్డును ప్రవేశపెట్టిన ఘనత కూడా తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.2 కోట్ల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామన్నారు. జీడీపీని పెంపొందించే అనేక రంగాలకూ బడ్జెట్‌లో రాయితీలు ఇచ్చామన్నారు. 68.89 లక్షల పట్టాదారులకు ఎకరానికి రూ.6వేల చొప్పున 3,460.94 కోట్లు రైతుభరోసా కింద రైతుల అకౌంట్లో జమ చేస్తామన్నారు. 45 రోజుల్లో మూడు విడతలుగా రైతుభరోసా రైతులందరి అకౌంట్లలో జమ అవుతాయని తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో స్కిల్డ్ యూనివర్శిటీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ చొప్పున మంజూరు చేశామన్నారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

మొదటి తరువాయి

ఇప్పటికే ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్పీజీ కేటాయింపులను పెంచింది.



## సంపాదకీయం

# గాడిదగుడ్డు ప్రవచనం




మన దేశంలో తరతరాలుగా సమాజంలో ఉన్నతులమనుకొనేవారు ప్రబోధిస్తున్న, ప్రవచిస్తున్న గొప్ప మాటలు విని తరించి, భరించి తన్మయత్వంలో వాస్తవిక జగత్తునే మర్చిపోయాం. పోతున్నాం కూడా. జగత్తు మిధ్య పలాయనం మిధ్య సిద్ధాంతాల పరంపరలో ఇంతకుమించి ఏముంటుంది! ఇప్పటికయినా ఒంటికి, తలకింటికి అర్థం కావాల్సింది ఏమిటంటే, ధర్మ ప్రబోధాల పేరుతో పండిత ఉద్ధండులు ఒలకబోస్తున్న అజ్ఞానం అవాంచనీయం ఎంతన్నదే తెలుసుకోవాల్సి ఉంది. ఇంతకంటే కుసంస్కార ప్రవచనం వేరే ఉంటుందా! "బడిలో పిల్లోడు చదివితే చదువతాడు లేకుంటే పోతాడు! వాడికి మధ్యాహ్నా భోజనమేమిటి? ఆ భోజనంలో గుడ్డేమిటి! గాడిద గుడ్డు అసహ్యకరంగా! ఆ గుడ్డుకు లెక్కలు.. డొక్కలు, దుస్తులిచ్చి, పుస్తకాలిచ్చి, అన్నంపెట్టి గాడిదగుడ్డా పెట్టి కూచోపెడితే, వాడిక చదువుతాడా? పెళ్లి కొడుకులా కూర్చోపెడతారా? అసలు బళ్లో తిండి పెట్టడమేమిటి?" ఇది మన వేదాధ్యయన ప్రవచనకారుని తలనిండా నింపుకున్న జ్ఞానం. ఇలాంటివి చెప్పే తరతరాలుగా సమాజంలోని అధిక భాగాన్ని చదువుకు దూరం చేశారు. కడుపునిండా తిండికి దూరం చేశారు. కడుపు నిండా తినగలిగి ఉన్నవారే చదువుకోవడానికి అర్హులని నిర్ణయించేశారు! అంతేకాదు, చదువుకున్నవాడు, తినికూచుని ఇలా మాటలు, బోధలు మాత్రమే చేయాలనీ నియమం చేశారు. ఇది అగ్రవర్ణుల అహంకారపూరిత హూంకారం. ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా సమాన హక్కులు, సమానత్వం అందరికీ చెందినవిగా ఉండాలనుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చినా, ఇంకా పేదరికం, ఆకలి, అవిద్య, అనారోగ్యం వెంటాడుతూనే ఉంది. రెండు పూటలా తినేందుకు బుక్కెడు అన్నం దొరకని అభాగ్యులు ఇప్పటికీ కోకొల్లలు. ఇక పిల్లల్లో పోషకాహారలోపం, రక్తహీనత, వయసుకు తగిన బరువులేకపోవడం, విటమిన్ లోపాలతో, భావిభారతం కొనసాగుతూనే ఉన్నది. పేదరికంలో ఉన్న ప్రజలు వారి పిల్లలను బడులకు పంపే పరిస్థితిలేదు. దానికి బదులు పనులకు పెట్టడాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితులను గమనించి మన అత్యున్నత న్యాయస్థానం. ప్రతివారికి ఆహారం హక్కుగా ఉండాలని, పిల్లలకు మధ్యాహ్నా భోజనాన్ని ప్రభుత్వాలు అమలుపరచాలని ఆదేశించింది. ఇప్పుడు మన ప్రవచనకారుడు, న్యాయస్థాన తీర్పును అపహాస్యం చేయడం మహానేరం కాదా! పేదవాళ్ల ఆకలిని, పేదరికాన్ని హేళన చేస్తూ వారి హక్కులపై దాడి చేయటం ఈ గరకపాటి వారితోనే మొదలయింది కాదు, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అనేకమంది చదువుతున్న పండితులు, వారు సోమరిపోతులుగా తయారవుతారని ప్రేలాపించడం చూశాం మనం. బడాబాబులు చేసిన అప్పులను ప్రభుత్వం మాఫీ చేయడాన్ని, కంపెనీలకు సబ్సిడీలు ఇవ్వడాన్ని మాత్రం వీరు ప్రశ్నించరు. అసలు పిల్లలకు భోజనం పెట్టడమేమిటి? అని ప్రశ్నించడం, గుడ్డుపెట్టేవాడికి బుద్ధుందా! అని తిట్టడం వెనకాల ఎంత ద్వేషం కడుపులో ఉందో! దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతుల పిల్లలకు అసలు చదువును నిరాకరించాలనే ఆలోచనలే దీనికి కారణం. అన్నీ సంపుష్టిగా ఉన్నవారే చదువుకు అర్హులనే భావనే అందులో కనిపిస్తున్నది. దారిద్ర్యం అనుభవించేవారికి కూడా చదువుకునే అవకాశాన్ని కల్పించేందుకు పాఠశాలలో మధ్యాహ్నా భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పరచుకున్న భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కు ఇది. ఆహారం, విద్య పొందటం అనేవి దయాదాక్షిణ్యాలమీద ఇచ్చే భిక్షకాదు, అది హక్కు. తరతరాలుగా శ్రామికులు సృష్టిస్తున్న సంపదను తమ వెనకాల వేసుకుని, సకల భోగాలు అనుభవిస్తూ బొజ్జలు పెంచిన జ్ఞాన ప్రవచనాలు ఇలానే ఉంటాయి. ఈ జ్ఞాన బోధకులు అసలైన నేరస్తులు, దుర్మార్గులు, అవినీతిపరుల మీద పల్లెత్తుమాట మాట్లాడరు. అన్యాయంగా దేశాలపై దాడులు చేస్తున్న సామ్రాజ్యవాద దేశాల గూర్చి కానీ, మానవ హననాన్ని గూర్చికానీ, పసిపిల్లలను నిర్దాక్షణ్యంగా చంపేస్తున్న యుద్ధ పిపాసులనూ ఏమీ అనరు. మహిళల వేషధారణల గూర్చి, కుల వివక్షతతో కూడిన వ్యాఖ్యలు చేయడం తప్ప, అసలు పేదరికానికి, ఆకలికి కారణాల జోలికే వెళ్లరు. వెటకారాలు, మూతివిరుపులు, ముచ్చుపలుకులు. ఇవీ ఉన్నత విద్యా పారంగతుల మనుకునే వారి ప్రవచనాంశాలు. వాళ్లకంటే కూడా, అట్లాంటి బోధకులను అనుసరిస్తున్న, వింటున్న అశేష ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది. విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడిన వారు క్షమాపణలు చెప్పాలి

# దుబ్బాక మండలంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి







**దుబ్బాక మార్చి 22 మహాప్రభ**
దుబ్బాక మండలం రగోత్తశీపల్లి,పోతారం వెంకటగిరి తండా, గ్రామాలలో అభివృద్ధి కొరకు మంజూరైన పలు పనులను ఈరోజు భూమి పూజ చేసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి రాగోత్తంపల్లి గ్రామంలో NREGS నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. పోతారం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ పనులను భూమి పూజ చేశారు. వెంకటగిరి తండా గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక AMC చైర్మన్ కొంగరి రవి, రగోత్తశీపల్లి గ్రామ సర్పంచ్ కడుదూరి పల్లవి నరేందర్ రెడ్డి, పోతారం గ్రామ సర్పంచ్ సల్కశీ రేణుక మల్లేష్ యాదవ్, వెంకటగిరి తండా గ్రామ సర్పంచ్ బానోత్ రంజా, చేగుంట ావీజ చైర్మన్ తాడెం వెంగళరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల శ్రీనివాస్, కీసర శ్రీనివాస్, కిసాన్ సేల్ జిల్లా నాయకులు మల్లు గారి రామచంద్ర రెడ్డి, శ్రీహరి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ మొత్తం అంకెల గారడి ...మాటల గారడి

**-మహిళలకు ఇస్తానన్న 2500 ల ఊసే లేదు :**
**- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**




**దేవరకొండ మార్చి 22( మహాప్రభ )**
శనివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత రవీందర్ కుమార్ మాట్లాడుతూ.. బడ్జెట్ మొత్తం అంకెల గారడీ, మాటల గారడీ తప్ప మొత్తం మోసం తో కూడిన బడ్జెట్ అని ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం లేదని, సకల జనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు, ఆరు గారంటే ఇలా ప్రస్తావనేలేదని కేవలం కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు, అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలను అమలుపై సంతకం, గ్యారంటీల గారడీతో నాలుగు కోట్ల మందికి కాంగ్రెస్ పార్టీ టోపీ పెట్టిందని అన్నారు, ప్రపంచ ఎన్నికల చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టో అత్యంత పెద్ద ప్రాడని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 840 రోజులు గడిచిపోయాయి కానీ ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని అన్నారు, మహిళలకు ఇస్తానన్న 2500 ల ప్రస్తావనేలేదని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 15 వేల రైతు భరోసా గురించి బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదని అన్నారు, అభయ హస్తం " మేనీ ఫెస్టోలో ప్రజలను నమ్మవలకి ఓట్లు తగ్గించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందన్నారు, మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పటికీ హామీలకు చట్టబద్ధత కల్పించకుండా, నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిస్తుందని అన్నారు,"" జేమ్స్ బాండ్ ల మాదిరిగా బాండ్ పేపర్లు రాసిచ్చి, వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు, ఈ బడ్జెట్ లో కూడా గ్యారెంటీ అన్న మాట లేకుండా " డిక్లరేషన్ అనే మాట లేకుండా ప్రతి వర్గాన్ని వంచిస్తుందని అన్నారు, అన్ని వర్గాల ప్రజల చెవిలో పువ్వులు పెట్టిందని తెలిపారు, ఈ బడ్జెట్లో సకల జనులకు మొండి చేయి చూపించి అంకెల గారడి, మాటల గారడి తప్ప పేదల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీ 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించారు, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు, ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24000 లో సంవత్సరానికి రూ12000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు, వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ. 4000 చొప్పున మొత్తం 54,000 బాకీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు, పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని అడిగారు, తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు, బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లో కలిపిన 20వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు, వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న రూ. 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు, మహిళలకు 18 ఏళ్లు నిండిన కోటి 58 లక్షల మందికి ఇస్తామని చెప్పిన రూ. 2500 ల మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ హామీ తక్షణమే అమలు చేయాలన్నారు, రైతులకు రైతు భరోసా పేరుతో రూ. 15000 ఇస్తామని చెప్పి ఇప్పటికే ఉన్న రైతుబంధునే అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు, సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటిన రాకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని అన్నారు, ఉద్యోగాల విషయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 11900 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, యువతను మోసం చేయడమేనని పేర్కొన్నారు, ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్లా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులుఎచీ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కౌన్సిలర్ అంజి గౌడ్, పొట్ట మురళి, పొట్ట మధు, బొడ్డుపల్లి కృష్ణ, ఇమ్రాన్, ముదిగొండ హరిదాస్, జైపాల్, అంజి తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలపై గల మెత్తిన సభలో

# రఘునందన్ రావు ఘనంగా మాట్లాడారు

**సిద్దిపేట మార్చి 22 మహాప్రభ**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మర్మేట లో జరిగిన ఫామ్ ఆయిల్ సభలో మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ కీలక వాక్యాలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రాంతాన్ని ఒక కన్నుగా దుబ్బాకను మరోకన్నుగా చూసి అభివృద్ధి చేయాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గం లో నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి చుట్టుప్రక్కల ప్రాంతాలకు నీళ్లు వెళ్తున్నప్పటికీ, అదే నియోజకవర్గానికి నీరు అందకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలంటే కాలువల ద్వారా నీటి సరఫరా కల్పించాలి. పామ్ ఆయిల్ తోటల



విస్తరణకు ప్రోత్సహించాలి... అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సమస్యలపై వినతి పత్రం అందించడం అభినందనీయం ఎంపీ రఘునందన్ రావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు రైతులు తెలిపారు. మన ఊరు రా చెరువులో నింపాలని అధికారులను కలవాలి ఎంపీ రఘునందన్ రావు గారికి కలసి వినతి పత్రం ఇవ్వాలి అని ప్రజలు వెల్లువిచ్చుకున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మనము ముందుకు రావాలి ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు, ఎంపీ రఘునందన్ రావు గారికి రైతుల సమస్యలలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కమర్షియల్ “ సిలిండర్లు వాడాల్సింది ఉంది కానీ...?

**-డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారు..**
**-మొద్దు నిద్రలో ఉన్న శాఖ అధికారులు**





**దుబ్బాక మార్చి 22 మహాప్రభ**
దుబ్బాక పట్టణంలో ప్రతి హోటల్ తో పాటు, మిర్చి, గప్ చుఫ్, సమోసా బండ్ల వద్ద కమర్షియల్ గ్యాస్ సిలిండర్ వాడాల్సి ఉండంగా, ప్రస్తుతం మమ్ము ఎవరు ఏం చేస్తారు అని ధైర్యంతో ఇంట్లో వాడే డొమెస్టిక్ సిలిండర్ ను వాడుతున్న వైనం. కానీ పౌరసరఫరాల అధికారులు, పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయా అనే అనుమానాలు పలువురు అంటున్నారు. దేశంలోనే గ్యాస్ కొరత ఉందని ప్రొద్దున రాత్రి వరకు న్యూస్ ఛానల్ వింటే గ్యాస్ కొరత ఉందని అంటున్నారు. కానీ వీరికి విచ్చలవిడిగా కమర్షియల్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు ఎట్లా సరపర అవుతుందని పలువురు అంటున్నారు, దుబ్బాక లో ఉన్న గ్యాస్ డీలర్ ఎంత కమిషన్ తీసుకొని వారికి సరఫరా చేస్తున్నారని అంటున్నారు. అదే పేద ప్రజలకు గ్యాస్ లేక కట్టెల పొయ్యి దిక్కుగా చేసుకొని వాడుతున్న వైనం నెలకొద్ది ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి పరిశీలించి కమర్షియల్ సిలిండర్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## రైతు ఉత్సవాలకు తరలి వెళ్లిన అక్బర్ పేట భూంపల్లి మండల రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**దుబ్బాక -మార్చి 22 మహాప్రభ**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో జరిగే రైతు ఉత్సవాలకు అక్బర్ పేట భూంపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మరియు రైతులు, ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, ఉప సర్పంచ్లు జీడిపల్లి రమేష్, రాసమల్ల స్వామి, మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్లపల్లి బాల గౌడ్, మల్లక్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూతురు కుమారస్వామి, కోరండ రవీందర్ రెడ్డి, భూశీపల్లి భీమ్ రావ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, మరియు పెద్ద ఎత్తున రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లడం జరిగింది.

## విద్యా రంగం పట్ల పాలకుల మాటలన్నీ తెలంగాణ బడ్జెట్ లో నీటి మూటలే

**-ప్రభుత్వ వైఖరి కి నిరసన గా 24న కలెక్టరెట్ ఎదుట ఆందోళన**
**-పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొనాలని టిపిటిఎఫ్ పిలుపు**



**మెదక్ జిల్లా మార్చి 22 మహాప్రభ**
విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరెట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా విద్యారంగానికి 20 శాతం గానీ, తెలంగాణ విద్యా కమిషన్ సూచించినట్లు 18 శాతం గాని, కనీసం కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో లో ప్రకటించినట్లుగా 15 శాతం కూడా బడ్జెట్ లో ప్రకటించక పోవడం వలన ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రైమరీ తరగతుల నిర్వహణ, విద్యార్థుల కిట్, బ్రేక్ ఫాస్ట్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంత తక్కువ బడ్జెట్ల్ కారణంగా పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు.
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ లాంటివి మాట మాటకు పేర్కొనే ముఖ్యమంత్రి ఇంత తక్కువ బడ్జెట్ లో వాటిని ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగ కేటాయింపులపై పున:పరిశీలన చేసి మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించే విద్యారంగానికి అధిక బడ్జెట్ కనీసం 15 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.బడ్జెట్ లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 24 న జిల్లా కలెక్టరెట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమం లో ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలునిచ్చారు.

## శ్రీ శ్రీ శ్రీ రెణుకా ఎల్లమ్మ 35వ కళ్యాణ వార్షికోత్సవలు

**బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్ మల్కాజిగిరీ 22 మార్చి ( మహాప్రభ)**
జీడిమెట్ల రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## జీడిమెట్లలో ఢిల్లీ గ్లోబల్ స్కూల్‌ను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్




**మేడ్చల్ మల్కాజిగిరీ మార్చి 22 ( మహా ప్రభ)**
ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు చెరుకుపల్లి తార, భరత్ సింహా రెడ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు రాజు, కొంపల్లి కౌన్సిలర్ రాజీ రెడ్డి, కొంపల్లి అధ్యక్షుడు సతీష్ సాగర్, గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ మల్లికార్జున్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సత్యమూర్తి, సీనియర్ నాయకులు శివాజీ, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా.




**మెదక్ జిల్లా మార్చి 22 మహాప్రభ**
లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యాశాఖ మరియు కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ ఔషధ సంస్థ ఎం ఎస్ ఎన్ లాబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి జాబ్ మేళాను 24 వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గంటలకు కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా డాక్టర్ ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు.
ఎం ఎస్ ఎన్ లాబరోటరీ ఒక అంతర్జాతీయ స్థాయి ఫార్మాస్యూటికల్ సంస్థగా హైదరాబాద్లో ప్రధాన కార్యాలయంతో 100 కి పైగా దేశాలకు ఔషధాలను ఎగుమతి చేస్తోంది. ఈ సంస్థలో ప్రస్తుతం సుమారు 500 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఈ జాబ్ మేళాలో క్రింది పోస్టులకు నియామకాలు నిర్వహించబడతాయి: సెల్ఫ్ డిటెక్టెడ్ టీమ్స్ అను ఉద్యోగానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ లో 50 శాతం మార్కులతో 2024 తరువాత పాసై, 17 నుండి 21 సంవత్సరాలు కలిగి ఉండాలి. దీనికి వార్షిక వేతనం 1,80,000. ఈ ఉద్యోగానికి ఏడాది పాటు ఉచిత వసతి ఇతర అలవెన్సులు ఉంటాయి. బీఎస్సీ కెమిస్ట్రీ అర్హత కలిగిన ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలకు అభ్యర్థులు 2022 తరువాత పాసై ఉండాలి.. వీరికి వార్షిక వేతనం 2,50,000. ఉచిత రవాణా తో పాటు ఇతర అలవెన్స్ ఉంటాయి. క్వాలిటీ కంట్రోల్ మరియు రీసెర్చ్ డెవలప్మెంట్ ఉద్యోగానికి ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పాసై ఉండాలి. వీరికి మూడు లక్షల వార్షిక వేతనం ఉంటుంది. ఇతర అలవెన్సులు ఉంటాయి. ఇది కేవలం పురుష అభ్యర్థులకు మాత్రమే.
**ఎంపిక విధానం:** అభ్యర్థులకు బేసిక్ కెమిస్ట్రీపై రాత పరీక్ష మరియు అనంతరం మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది. ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన విద్యార్థులు తమ అర్హత పత్రాలతో (సర్టిఫికేట్లు) సమయానికి హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మెదక్ మరియు పరిసర ప్రాంతాల డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానాన్ని బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశమని కన్వీనర్ తెలిపారు.

## రామాయంపేట మున్సిపల్ రెండో వార్డులో కొండచిలువ హల్చల్



**రామంపేట మార్చి 22 మహాప్రభ**
రాంపేట మున్సిపాలిటీ రెండోవాడు కోమటిపల్లికి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు లేకపోవడం వల్ల పాములు కొండచిలువలు . హల్చల్ చేస్తున్నాయి . ఎస్సీ కాలనీలో ఎన్ని రోజులుగా వీరు దీపాలు సరిగా లేకపోవడంతో కొండచిలువలు పాములు ఇంట్లోకి వస్తున్నాయని గల్లి వాసులు తెలిపారు ఇకనైనా మున్సిపాలిటీ వారు కాలానికి లైట్లు వేయగలరని ప్రజలు కోరుతున్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



**వెల్దండ, మార్చి 22 మహాప్రభ**
వెల్దండ మండల కేంద్రంలోని చెదురుపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. కల్వకుర్తి సీఐ వెంకటరెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ వివేక్ తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వివేక్, శృతి, కానిస్టేబుళ్లు మహేష్, నర్స, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ వాహనంలో కాకుండా బాటిల్ లో ఇవ్వచ్చా....?

- కొంతమంది బాటిల్లో తీసుకపోయి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు
- ప్రభుత్వం నిధులను అందించని పెట్రోల్ బంకులు



**దుబ్బాక –మార్చి 22 మహాప్రభ**
ప్రస్తుత పెట్రోల్ బంకు యాజమాన్యులు వచ్చిన వాహనంలో కాకుండా, కాళీ బాటిళ్లలో వద్దు..... వ్యాపారు లబ్ధి కోసం ప్లాస్టిక్ బాటిల్ నింపిస్తున్నారు. నాడు బాటిళ్లలో పెట్రోల్ తీసుకుని వెళ్లి దాఖలాలు ఎన్నో ఉన్నాయి. కానీ ప్రస్తుతం ప్లాస్టిక్ బాటిల్లో మద్య ప్రాణాన్ని నింపి పేదల ఆరోగ్యాన్ని అనారోగ్యానికి గురి చేస్తుందని పలువురు అంటున్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం



**దేవరకొండ మార్చి 22 మహాప్రభ**
స్థానిక జంగాల కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ కూతురు దువ్వ భావన (5) చిన్నారికి గత 15 రోజుల క్రితం అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది, చిన్నారికి ఖర్చులతో కూడిన వైద్యం కావడంతో తండ్రి ప్రవీణ్ కుమార్ మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సహాయం కోరడం జరిగింది, మన హెల్పింగ్ అసోసియేషన్ మిత్రులు వారి ఇంటికి వెళ్లి రూ. పదివేల రూపాయలు సహాయం చేశారు. బాధితులు మన హెల్పింగ్ హాండ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

## భద్రాచలానికి రామ్ సాగర్ నుండి కదిలిన గోటి తలంబ్రాలు

-రామకోటి రామరాజుకు తలంబ్రాలు అందజేసిన భక్తులు



**దుబ్బాక మార్చి 22 మహాప్రభ**
భద్రాచల రామయ్య కళ్యాణానికి రామ్ సాగర్ రామాలయశీ నుండి కదిలిన గోటి తలంబ్రాలు, శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సంవత్సరం 3 క్వింటాళ్ల గూటి తలంబ్రాలు అందించాలన్న సంకల్ప దీక్షతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామనామ స్మరణ చేయించి గోటి తలంబ్రాలు సిద్ధం చేపిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నాడు రామ్ సాగర్ మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన గోటి తలంబ్రాలను రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భక్తితో ప్రతి భక్తుడు కూడా మేము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మేము వెలిచిన తలంబ్రాలు రామయ్య కళ్యాణానికి చేరడం ఎన్నో జన్మల పుణ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో యెనిశెట్టి వెంకటేశం, ఆదిరెడ్డి, యాదగిరి, నగేష్, చంద్రం, పోచయ్య, పాల్గొన్నారు.

### నేటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎలిగేడు,మార్చి 22 మహాప్రభ**
ఎలిగేడు మండలంలోని లాలపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి తెలిపారు.కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్ సర్జన్ వంటి వైద్య నిపుణులు సేవలు అందించనున్నారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి కోరారు.

# రామయంపేట్ లో కోతుల బెడద



**రామయంపేట మార్చి 22 మహాప్రభ**
రామయంపేట్ లో కోతుల బెడద ఎక్కువ అయినందున ఊర్లో నుండి పొద్దున బస్టాండ్ కు వెళ్లే పరిస్థితులు లేకుండా పోయాయి. రోజు ఉదయం మెయిన్ రోడ్డు పై పక్కన చెత్త వేయడంతో షాప్ ల వారు షాపుల నుండి కింద పడ్డ పప్పులు కొన్ని వస్తువులను చెత్త కుప్పలో పాడేయడం వల్ల మరియు వారు ఉదయం రాలేక షాపులు బంద్ చేసి సమయంలో షాప్ ముందల కుప్పలుగా పడేయడం వలన .కోతులకు ఆహారం సరిగ్గా దొరకకపోవడం వలన చెత్త కుప్పల దగ్గరకు వచ్చి అందులో కుప్పల వందర చిందరవందరగా చేసి అందులో నుండి పప్పులను ఇతర వస్తువులను తిను బండరాలను చెత్త నుండి వేరు చేసుకుంటూ నడిరోడ్డు పైన కూర్చొని తింటున్నాయి. అందువలన నడిరోడ్డుపై కోతులు గుంపులుగా కూర్చుండడంతో దారి నుండి ఎవరైనా బస్టాండ్ కు వెళ్లాలన్న కోతులను చూసి భయపడుతున్నారు ఒకవేళ ఎవరైనా వెళ్తుంటే వారిపై దాడి చేసి వారి వద్ద ఉన్న బ్యాగులను లాక్కొని వారిపై దాడికి పాల్పడుతున్నాయి. ఈ విషయాన్ని ప లు మున్సిపాలి కు విన్నవించుకున్నప్పటికీమార్లు మున్సిపల్ కు విన్నవించుకున్నప్పటికీ మాజీ చైర్మన్ చొరవ తీసుకొని ఇంతకుముందు కోతులను పట్టించడం జరిగింది. దాంతో కొంత కోతుల బెరద తగ్గినది. మరియు మళ్లీ ఇప్పుడు కోతుల బెడద ఎక్కువై మనుషులను ఉదయం నడి రోడ్డుపై కూర్చుండడంతో ఉదయం ఎవరైనా బస్టాండ్ వద్దకు వెళ్లలేని పరిస్థితి మారినది దీనికి మున్సిపాలిటీ వారు. దుకాణదారులను చెత్త బయట వేయకుండా చూడడం చెత్త బండి వచ్చిన తర్వాతనే చెత్తను బండిలో వేయించడం వారికి మునిసిపల్ వారు చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని. కోతుల బెరద లేకుండా చేయాలని రామయంపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు



**హైదరాబాద్, మార్చి 22 మహాప్రభ**
శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ టాంక్‌బండ్ వద్ద శాలివాహన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు, రచయిత నేదునూరి కనకయ్య మాట్లాడుతూ,శాలివాహనుడు కుమ్మరుల ముద్దుబిడ్డ, భారతదేశాన్ని పాలించిన గొప్ప చారిత్రక పురుషుడు. ఆయన పేరుతోనే శాలివాహన శకం ప్రారంభమైంది. బహుజనులకు స్ఫూర్తి ప్రదాత అయిన ఈ వీరుని ఆదర్శంగా తీసుకుని కుమ్మరులు, బహుజనులు రాజ్యాధికారాన్ని చేపట్టాలి అని పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహిత్య అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ, శాలివాహనుడు కుమ్మర కులంలో జన్మించి దక్షిణ భారతదేశాన్ని పాలించడమే కాకుండా విక్రమార్కుడిని ఓడించి ఉత్తర భారతదేశాన్ని కూడా ఏలాడు. ఆయన పాలనలో భారతదేశం అంతా ఒకే ఏకత్వంలో నిలిచింది అని అన్నారు.బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు నాగభూషణం మాట్లాడుతూ, శాతవాహనులు ప్రతిష్ఠానపురం, ధాన్యకటకం, కోటిలింగాలను రాజధానులుగా చేసుకుని 400 సంవత్సరాలకు పైగా 32 మంది రాజులు పాలించారు అని వివరించారు.డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ బుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి వంటి రాజులు స్త్రీల అభివృద్ధికి, సంక్షేమానికి అత్యంత గౌరవం ఇచ్చారు. శాలివాహనుడు లక్షలాది పద్యాలు రచించిన రాజకవి అని అన్నారు.కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ, కుమ్మరులు ఐక్యంగా బలంపుంజుకుని శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. పలువురు వక్తలు శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిక్షపతి లక్ష్మీనారాయణ, జి.పి.రావు, శ్యాంకుమార్, శ్రీనివాస్, రూపేష్, పూర్ణచందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. శాలివాహన విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ నేతల విమర్శలు



**పెద్దపల్లి,మార్చి 22 మహాప్రభ**
రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధుకర్‌తో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బడ్జెట్ అని, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలకు గండికొట్టి, స్కామ్‌లకు ప్రోత్సాహం ఇస్తోందని ఆరోపించారు.వారు పేర్కొన్న వివరాల ప్రకారం, రూ.3,24,234 కోట్లతో ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప ఏమీ లేదని, రాష్ట్ర ఆదాయం పడిపోయిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలో టాప్ రాష్ట్రంగా నిలిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలోకి వెళ్ళిందని అన్నారు.ఆరు గ్యారెంటీలకు తగిన నిధులు కేటాయించలేదని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు, యువతకు స్కూటీల పథకం, గృహజ్యోతి పథకం వంటి వాటికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. రైతు భరోసా, ధాన్య బోనస్, గురుకుల పాఠశాలల అభివృద్ధి వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.దళితులకు ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం హామీని పూర్తిగా విస్మరించారని, ఇందిరమ్మ బీమా పథకం అమలుపై కూడా స్పష్టత లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కష్టాలు, కన్నీళ్లు, కూల్చివేతలు, పేల్చివేతలే అని తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారదాసు మారుతీ, పూదరి చంద్రశేఖర్, కేధం కిషోర్, అఫ్జల్ బాబా, ప్రేమ్ కుమార్, గాజుల అరుణ్, నేరటి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, దాసరి బాలరాజు, కుమార్ నాయక్, మేకల కొమురయ్య, కుమార్ యాదవ్, బోన్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వనభోజనాలతో ఆత్మీయ అనుబంధం

- మంచాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 మహాప్రభ**
మంచాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సామూహిక భోజనాలు, ఆటపాటలతో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక అనుబంధాలను బలపరుస్తాయని సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ గుప్త పేర్కొన్నారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా కోశాధికారి వనపర్తి బద్రినాథ్ గుప్త పాల్గొని మాట్లాడుతూ, “వనభోజనాలు ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమైన సంప్రదాయం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి నరేష్, మాజీ అధ్యక్షుడు కండె మల్లేష్ గుప్త, సంఘ పెద్దలు ఎల్‌బి శాస్త్రి, రాజేష్‌తో పాటు మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రూ.11 వేలు తగ్గిన బంగారం.. కొనుగోలు చేసేవారికి భారీ శుభవార్త.. ఇదే మంచి ఛాన్స్



డాలర్ బలపడటం, ఫెడ్ వడ్డీ రేట్లపై అనిశ్చితి, అంతర్జాతీయ ఉద్రిక్తతల క్రమంలో గోల్డ్ రేట్లలో తగ్గుదల నమోదవుతోంది. ఈ వారంలో బంగారం ధరలు తగ్గుతూనే ఉన్నాయి. ఆదివారం కూడా గోల్డ్ రేట్లు పడిపోగా.. వచ్చే వారంలో కూడా భారీగా కుప్పకూలే అవకాశముంది. ఈ వారం పొడవునా బంగారం ధరలు పతనమవ్వగా.. రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశాలున్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి.మార్చి 13న గోల్డ్ రేటు రూ.1,58,399 వద్ద ఉండగా.. మార్చి 16 నాటికి రూ.1,55,714కి తగ్గింది. మార్చి 17న రూ.1,55,668కి పడిపోగా.. మార్చి 18న రూ.1,54,879కి డౌన్ అయింది. మార్చి 19న రూ.1,47,889 వద్ద ట్రేడ్ అవ్వగా.. మార్చి 20 నాటికి రూ.1,47,218 వద్ద ముగిసింది.గత వారంతో పోలిస్తే ఈ వారంలో పసిడి ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో సాధారణంగా గోల్డ్ రేట్లు పెరుగుతాయి. కానీ డాలర్ బలపడటం, మార్కెట్ల అస్థిరత, పెట్టుబడిదారులు నగదు అవసరాల కారణంగా బంగారాన్ని విక్రయించారు. దీని వల్ల గోల్డ్ రేట్లు తగ్గాయిడాలర్ బలపడటం బంగారం డిమాండ్‌ను తగ్గించింది. ఇక ఫెడ్ వడ్డీ రేట్లను సవరిస్తుందనే భయాలు ఒత్తిడిని పెంచాయి. ఇక పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ పెట్టుబడిదారలు లాభాలను పొందారు. ఇక యుద్ధ పరిస్థితుల క్రమంలో ముడి చమురు ధరలు పెరగడం ద్రవ్యోల్బణం భయాలను పెంచింది. బంగారం ధరల పతనానికి ఇవే కారణంగా చెప్పవచ్చు. ఈ వారంలో బంగారం ధరలు రూ.11 వేలు తగ్గాయి.ఇక వెండి ధరలు కూడా కుప్పకూలాయి. మార్చి 13న కిలో సిల్వర్ రూ.2,60,488 వద్ద ఉండగా.. మార్చి 20 నాటికి రూ.2,32,364కి తగ్గిపోయింది. ఈ వారంలో మొత్తం రూ.28 వేల మేర క్రాష్ అయింది. బంగారంతో పోలిస్తే సిల్వర్ ధరల తగ్గుదల ఎక్కువగా ఉంది. ఆర్థిక అనిశ్చితి వల్ల ధరలు తగ్గాయని చెప్పవచ్చు.

## జాన్‌డీర్ సరికొత్త ట్రాక్టర్లు



**న్యూఢిల్లీ**

ప్రముఖ ట్రాక్టర్ల తయారీ సంస్థ జాన్ డీర్.. మార్కెట్లోకి 5130 ఎం సిరీస్ ట్రాక్టర్లను పరిచయం చేసింది. వ్యవసాయ రంగంలో వస్తున్న డిజిటల్ మార్పులకు అనుగుణంగా ఈ నయా ట్రాక్టర్లను తీర్చిదిద్దినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.5 ఎం సిరీస్‌లో భాగంగా ప్రవేశపెట్టిన 5130 ఎం ట్రాక్టర్ 130 హెచ్‌పీ సామర్థ్యంతో పనిచేయనున్నది

## నయా స్కోడా కుషక్.. ప్రారంభ ధర రూ 10.69 లక్షలు

హైదరాబాద్ : స్కోడా ఇండియా మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. నూతన కుషక్ ఎస్‌యూవీ మాడల్‌ను తీసుకొచ్చింది. రూ.10.69 లక్షల ప్రారంభ ధరతో లభించనున్న ఈ కారు గరిష్ఠంగా రూ.19 లక్షలుగా నిర్ణయించింది.పాత మాడల్‌తో పోలిస్తే ఈ నయా మాడల్‌ను ఆధునీకరించినట్టు, ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, వాతావరణానికి తగ్గట్టుగా ఏసీ కంట్రోల్, 17.7 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయడంలో భాగంగా 40కి పైగా భద్రత ఫీచర్లు, 1.5 టీఎస్‌ఐ ప్రిస్టేజ్ ఇంజిన్‌తో రూపొందించినట్టు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ అశిష్ గుప్తా తెలిపారు. లీటర్ పెట్రోల్‌కు 19.66 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది.




# స్పోర్ట్స్

## ఐదు బంతుల్లో 5 సిక్సర్లు.. వైల్డ్ ఫైర్ ఆటతో అలరించిన కొత్త కుర్రాడు..!

ఐపీఎల్ అంటే చాలు కుర్రాళ్లు రెచ్చిపోతుంటారు. తమదైన దూకుడుతో అలరిస్తూ జాతీయ సెలెక్టర్ల దృష్టిలో పడాలని ఆశ పడుతారు. ఐపీఎల్ మెరుపులతో భారత జట్టు జెర్సీ వేసుకోవాలని కలలు కంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ యువకెరటం సలీల్ అరోరా త్వరలోనే ఈ జాబితాలో చేరేలా కనిపిస్తున్నాడు. పంతొమ్మిదో సీజన్ లక్ష్యంగా నెట్స్‌లో చెమటోడ్చుతున్న సలీల్ సిక్సర్ల మోత మోగించాడు. శనివారం ప్రాక్టీస్ మ్యాచ్‌లో శివమెత్తిన ఈ చిచ్చరపిడుగు వరుసగా ఐదు బంతులకు ఐదు సిక్సర్లు బాది నాతో జాగ్రత్త అని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపాడు.మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పంతొమ్మిదో సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. పవర్ హిట్టర్లతో నిండిన ఆరెంజ్ ఆర్మీలో మరో కుర్రాడు సిక్సర్లతో వార్తల్లో నిలిచాడు. శనివారం ప్రాక్టీస్ మ్యాచ్‌లో



రెచ్చిపోయిన సలీల్ అరోరా ఐదు సిక్సర్లతో వారెవా అనిపించాడు. ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో సీనియర్ పేసర్ జయదేవ్ ఉనాద్కట్ ఓవర్లో చివరి రెండు బంతుల్ని సిక్సర్లుగా మలిచిన సలీల్.. ఆ తర్వాత ఓంకార్ తరమలేకు చుక్కలు చూపించాడు. అతడు సంధించిన తొలి మూడు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపాడు. మినీ వేలంలో రూ.1.50 కోట్లు పలికిన సలీల్.. తన స్టయిల్ అటాకింగ్ గేమ్‌తో పంతొమ్మిదో సీజన్‌లో చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. వికెట్ కీపరైన ఈ కుర్రాడిని ఆరెంజ్ ఆర్మీ ఎన్ని మ్యాచుల్లో ఆడిస్తుందో చూడాలి.

**కమిన్స్ ఆలస్యంగా**

ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్ హైదారబాద్ ఈసారీ తడాఖా చూపించాలనుకుంటోంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వంటి హిట్టర్లకు తోడు తాత్కాలిక కెప్టెన్ ఇషాన్ శర్మ దంచేసేందుకు సిద్ధమవుతున్నారు. రెగ్యులర్ సారథి ప్యాట్ కమిన్స్ ఆలస్యంగా జట్టుతో కలువనున్నాడు. సో.. ఆలోపు ఇషాన్ సారథ్యంలోనే ఆరెంజ్ ఆర్మీ ఆడనుంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో హైదరాబాద్ తలపడనుంది.

## ఐపీఎల్ కోసం పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు డుమ్మా.. రాజస్థాన్ గూటికి శ్రీలంక కెప్టెన్..!





ప్రపంచంలోనే పాపులర్ టీ20 లీగ్‌గా పేరొందిన ఐపీఎల్ కోసం పలువురు క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను వీడుతున్నారు. ఇప్పటికే జింబాబ్వే ఆటగాడు బ్లెస్సింగ్ ముజరబాని పీఎస్‌ఎల్‌కు గుడ్ బై చెప్పేసి కోల్‌కతా నైట్ రైడర్స్ స్క్వాడ్‌లో చేరగా.. శ్రీలంక కెప్టెన్ దసున్ శనక సైతం పీఎస్‌ఎల్ నుంచి వైదొలగనున్నాడు. ఇటీవల పొట్టి ప్రపంచకప్‌లో చెలరేగిన శనకతో రాజస్థాన్ రాయల్స్ ఒప్పందం చేసుకోనుంది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ పంతొమ్మిదో సీజన్ మరో ఆరు రోజుల్లో ప్రారంభమవ్వనుంది. మెగా టోర్నీకి కౌంట్‌డౌన్ మొదలేన వేళ గాయాలతో వైదొలిగిన వారి స్థానంలో కొత్త వారిని తీసుకుంటున్నాయి ఫ్రాంచైజీలు. దాంతో, పాకిస్థాన్ సూపర్ లీగ్ వేలంలో అమ్ముడైన ఆటగాళ్లు సైతం ఐపీఎల్ ఆడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు పాకిస్థాన్ సూపర్ లీగ్ కాంట్రాక్టును సైతం వదులుకుంటున్నారు.తాజాగా దసున్ శనక కూడా ఐపీఎల్ కోసం పీఎస్‌ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. ఆల్‌రౌండరైన శనకను కొనేందుకు రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సిద్దంగా ఉంది. గాయపడిన ఆల్‌రౌండర్ సామ్ కరన్ స్థానంలో శనకను తీసుకోవాలని ఫ్రాంచైజీ పావులు కదుపుతోంది. ఇదే విషయంపై ప్రశ్నించగా అవును. మేము శనకతో ఒప్పందం చేసుకోబోతున్నాం. కొన్ని అంశాలు పూర్తి కావాల్సి ఉంది. అతడు శ్రీలంక క్రికెట్‌కు కొన్ని పేపర్లు సమర్పించాల్సి ఉంది అని రాజస్థాన్ రాయల్స్ అధికారి ఒకరు క్రిక్‌బజ్‌తో వెల్లడించాడు.

**రూ.75 లక్షలకు**

నిరుడు అబుధాబీలో జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో దసున్ శనకను కొనేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. కానీ, ఇటీవల ప్రపంచకప్‌లో చెలరేగిన అతడితో పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీ లాహోర్ క్యాలండర్స్ పాక్ కరెన్సీలో రూ.75 లక్షలకు కొన్నది. అయితే.. శనక ఐపీఎల్ ఆడాలని నిర్ణయించుకున్నందున పీఎస్‌ఎల్ కాంట్రాక్ట్ ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది.

## పంత్‌కు ప్రమోషన్.. మిడిలార్డర్ బ్యాటర్‌గా విధ్వంసక హిట్టర్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ బ్యాటింగ్ ఆర్డర్ మారనుంది. నాలుగు, ఐదో స్థానాల్లో ఆడిన పంత్ ఈ ఎడిషన్‌లో మూడో స్థానంలో క్రీజులోకి రానున్నాడు. పవర్ ప్లేలో వికెట్ పడితే.. వేగంగా పరుగులు రాబట్టే బాధ్యతను కెప్టెన్‌కు అప్పగించింది లక్నో యాజమాన్యం. నిరుడు నికోలస్ పూరన్ మూడులో ఆడగా.. ఈసారి పంత్ చెలరేగిపోనున్నాడు.పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జెర్సీ, కొత్త లోగోతో లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగుతోంది. ఈసారైనా ఐపీఎల్ ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్న లక్నో జట్టు అయోధ్య రాముడిని దర్శించుకుంది కూడా. మెగా టోర్నీకి ఆరు రోజులు ఉన్నందున అన్ని విభాగాలను సరి చూసుకుంటున్న రిషభ్ పంత్ సేన బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలనుకుంటోంది. గత సీజన్‌లో మూడో స్థానంలో ఆడిన నికోలస్




పూరన్‌ను మిడిలార్డర్‌లో ఆడించి.. సారథికి ప్రమోషన్ ఇవ్వాలనుకుంటోంది.మెగా వేలంలో రికార్డు ధర(రూ.27 కోట్లు) పలికిన పంత్‌ను జట్టు అవసరం రీత్యా మూడో స్థానంలో ఆడించాలని లక్నో సూపర్ జెయింట్స్ భావిస్తోంది. 'దూకుడుగా ఆడే పంత్ మూడో స్థానానికి పక్కగా సరిపోతాడని మేనేజ్‌మెంట్ సహా అతడు భావిస్తున్నాడు. అందుకని ఈ సీజన్‌లో టాపార్డర్‌లో ఎడెన్ మర్క్‌రమ్, మిచెల్ మార్ష్, రిషభ్ పంత్ ఆడుతారు. మిడిలార్డర్‌లో మాత్రం ఈ షరతులేమీ లేవు. ఆ రోజు ఆటను బట్టి ఎవరిని ముందు పంపాలి? అనేది అప్పటికప్పుడు నిర్ణయిస్తాం' అని లక్నో వర్గాలు పీటీఐతో తెలిపాయి.గత సీజన్‌లో పంత్‌పై భారీ ఆశలు పెట్టుకున్న లక్నోకు తీవ్ర నిరాశే మిగిలింది. 13 మ్యాచుల్లో మోస్తరుగా ఆడిన అతడు ఆఖరి మ్యాచ్‌లో ఆర్సీబీపై సెంచరీ(118 నాటౌట్)తో 269 పరుగులు సాధించాడు. ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో ఏప్రిల్ 1న ఢిల్లీ క్యాపిటల్స్‌తో లక్నో తలపడనుంది.



## లవ్ టుడే' బ్యూటీ స్టన్నింగ్ ఫొటో షూట్..



# అలాంటి ట్రోల్స్ వల్ల చాలా ఏడ్చా:

అందాల భామ శ్రీలీల ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. తెలుగులో తక్కువ సమయంలోనే ఈ అమ్మడు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన శ్రీలీల తెలుగులో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. పెళ్ళిసందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల.. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది. ఆతర్వాత రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. ధమాకా సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో శ్రీలీల కు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయింది. ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేసింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకూ అందరితో కలిసి నటించింది. కానీ హిట్స్ మాత్రం శ్రీలీలకు దక్కలేదనే చెప్పాలి.తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. రీసెంట్ గా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. మార్చ్ 19న విడుదలైన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే హిట్స్ కంటే ఫ్లాపులే ఎక్కువ ఉన్న శ్రీలీల పై గతంలో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఫ్లాపుల కారణంగా శ్రీలీల ట్రోల్స్ బారిన పడింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పై వచ్చిన ట్రోల్స్ పై స్పందించింది శ్రీలీల. కెరీర్ బిగినింగ్ లో నేటిజన్ ట్రోల్స్ విషయంలో చాలా భయపడ్డాను. కొన్నిసార్లు చాలా బాధగా అనిపించేది.. ఏడ్చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పుడు మా అమ్మతో ఇదంతా నావల్ల అవుతుందా.? కాలేజీకి తిరిగెళ్లిపోనా.? అని అడిగాను. ఎందుకంటే నేను చాలా సెన్సిటివ్. కానీ, ఇప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కొంటున్నా అని చెప్పుకొచ్చింది శ్రీలీల. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# 'పెద్ది' ఐటెం సాంగ్‌లో మృణాల్ ఠాకూర్..

## రామ్ చరణ్‌తో స్పెషల్ డ్యాన్స్‌కు సిద్ధమా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మిగిలి ఉన్న కీలక అంశాల్లో ఒకటైన ఐటెం సాంగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు బుచ్చిబాబు సన స్పెషల్ సాంగ్ కోసం సరైన హీరోయిన్ ఎంపికపై కొంతకాలంగా తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. మొదట ఈ పాటలో ముగ్గురు లేదా నలుగురు హీరోయిన్లను తీసుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, సమయం తక్కువగా ఉండటంతో ఆ ప్లాన్‌ను విరమించుకున్నట్లు సమాచారం. తాజాగా ఈ స్పెషల్ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన నటించేందుకు మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వాస్తవానికి ఈ వార్త కొద్దిరోజుల క్రితమే వినిపించినా, అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఇటీవల మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు, ఆమె హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలియజేసే పోస్టులు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఆమె 'పెద్ది' పాట షూట్ కోసమే నగరానికి వచ్చినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇక మృణాల్ ప్రస్తుతం అడివి శేష్‌తో కలిసి నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రమోషన్లతో కూడా బిజీగా ఉన్నారు. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఆమె డేట్లను టీమ్ ప్రత్యేకంగా ప్లాన్ చేసింది. ఈ ప్రమోషన్ల మధ్యలో లభించే గ్యాప్‌లోనే 'పెద్ది' ఐటెం సాంగ్ షూట్ పూర్తి చేయాలని యూనిట్ భావిస్తోంది మరో ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ పాటలో మృణాల్ ఠాకూర్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కనిపించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమా నుంచి టీజర్ లేదా ట్రైలర్ రూపంలో స్పెషల్ అప్డేట్ ఇవ్వొచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉండగా, 'పెద్ది' సినిమా వాయిదా పడుతుందనే ప్రచారాలకు చిత్రబృందం ఇప్పటికే చెక్ పెట్టింది. ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానుండగా, బిజినెస్ వ్యవహారాలు కూడా క్రమంగా పూర్తి అవుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల తేదీ మిస్ కాకూడదనే పట్టుదలతో యూనిట్ పగలు రాత్రి శ్రమిస్తోంది. రెహమాన్ అందుబాటులోకి రాగానే సెకండాఫ్ రీ-రికార్డింగ్ పనులు వేగవంతం కానున్నాయి. మొత్తం మీద అన్ని పనులు ప్లాన్ ప్రకారం సాగుతున్న నేపథ్యంలో 'పెద్ది' విడుదల వాయిదా పడే అవకాశాలు లేవనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.






# రైతులే 'వంద దేవుళ్లు'

హీరో విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కలయికలో వచ్చిన 'బిచ్చగాడు' చిత్రం సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా వీరిద్దరి కాంబినేషన్‌లో 'వంద దేవుళ్లు' పేరుతో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. శనివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హీరో మంచు విష్ణు సోషల్‌మీడియా ద్వారా ఆవిష్కరించారు రైతు సమస్యలు చుట్టూ ఈ కథ నడుస్తుందని, విజయ్ ఆంటోని రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తారని, బలమైన సామాజిక సందేశం మేళవించిన చిత్రమిదని మేకర్స్ తెలిపారు. స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామంజనేయులు జవ్వాజి, సమర్పణ: ఫాతిమా విజయ్ ఆంటోని, దర్శకత్వం: శశి.

# టికెట్ ధరలు తగ్గించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' టీమ్..

## -ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకర్షించే స్ట్రాటజీ!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన మాస్ ఎంటర్టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ మూవీ ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విడుదలైన మొదటి రోజునుంచే ఈ సినిమా మంచి స్పందనను అందుకుంటూ, ముఖ్యంగా వీకెండ్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో సాలిడ్ కలెక్షన్లను రాబడుతోంది. సినిమాలో మాస్ ఎలిమెంట్స్, పవన్ కళ్యాణ్ స్టైల్ యాక్షన్, ఎంటర్టైనింగ్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఈ సినిమాకు టికెట్ ధరలు పెంచిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపు సాధారణ ప్రేక్షకులపై, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌పై ప్రభావం చూపిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.టికెట్ రేట్లు ఎక్కువగా ఉండటంతో కొంతమంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి వెనుకంజ వేస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ టికెట్ ధరలతోనే సినిమా ప్రదర్శించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా మరింత మంది ప్రేక్షకులను థియేటర్లకు రప్పించి, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకర్షించాలని మేకర్స్ భావిస్తున్నారు. టికెట్ ధరలు తగ్గించడం వల్ల సినిమాకు లాంగ్ రన్‌లో మరింత కలెక్షన్లు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. థమర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. సినిమాకి తొలి రోజే మిక్స్ డ్ టాక్ లభించింది. అయితే టికెట్ ధరలు తగ్గించే ఈ నిర్ణయం 'ఉస్తాద్ భగత్ సింగ్'కు ఎంతవరకు ప్లస్ అవుతుందో రాబోయే రోజుల్లో స్పష్టమవనుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com